# జనాజా నమాజు (మృతదేహంపై చదివే నమాజు)

## 102 చెక్ లిస్టు

Shaikh Arshad Basheer Umari Madani
Hafiz, Aalim, Faazil (Madina University, KSA), MBA.
Founder & Director of AskIslamPedia.com

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

మరణం తరువాత జీవితం కోసం సిద్ధమవటం విశ్వాసుల అఖీదా లోని మూల సూత్రం

1. మరణం కోరడం సమంజసం కాదు. (బుఖారీ:7235)

2. భరించలేని కష్టం లేదా సమస్య ఉంటే మరణం కోరకూడదు. వేరే దారి లేనిచో ఇలా దుఆ చేయాలి :

3. **అల్లాహుమ్మ అహ్యిని మా కానతిల్ హయాతు ఖైరల్ లి, వతవఫ్ఫనీ ఇజా కానతిల్ వఫాత్ ఖైరల్ లి.**

అనువాదం : ఓ అల్లాహ్ ! నా జీవితంలో మంచిదనం, మేలు ఉన్నంత వరకు నాకు జీవితం ప్రసాదించు మరియు మరణంలో నాకు మేలు ఉన్నప్పుడు నాకు మరణం ప్రసాదించు. **(బుఖారీ:6351)**

దైవప్రవక్త ﷺ మరో దుఆ కూడా సూచించారు :

**అల్లాహుమ్మ ఇన్నని అస్ అలుక ఫీలల్ ఖైరాతి, వ తర్కల్ మున్కరాతి, వ హుబ్బల్ మసాకిని, వ అన్తఘ్ ఫిర్లి, వ**

**తర్హమిన్న, వ ఇజా అరత్త ఫితతత ఖౌమి ఫతవఫ్ఫని ఘైర్ మఫ్తూని, వ అస్ అలుక హుబ్బక్, వ హబ్బ మన్ యుహియ్యూక్, వ హుబ్బ అమలి యుఖర్రి బుని ఇలై హుబ్బిక్. (తిర్మిజి:3235)**

అనువాదం : "ఓ అల్లాహ్ ! నేను పుణ్య కార్యాలు చేసే మరియు చెడు కార్యాలకు దూరంగా ఉండే సద్బుద్ధిని ప్రసాదించమని నిన్ను కోరుతున్నాను మరియు పేదలను ప్రేమించాలనుకుంటున్నాను, నువ్వు నన్ను క్షమించాలని, నాపై దయ చూపాలని వేడుకుంటున్నాను, నీవు ఏ జాతినైనా పరీక్షించాలనుకుంటే, నువ్వు నాకు ఉపద్రవంలో వేసే ముందు మరణం ప్రసాదించు, నేను నిన్ను మరియు నిన్ను ప్రేమించే వ్యక్తిని ప్రేమించే సద్బుద్ధి ప్రసాదించు, నిన్ను సంతోషపరిచే కార్యాలను నా ద్వారా చేయించాలని కోరుతున్నాను."

దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "ఇది సత్యం, దీన్ని చదువు, కంఠస్థం చేయి మరియు ఇతరులకు నేర్పించు."

4. మరణాన్ని అధికంగా జ్ఞాపకం చేసుకోవాలి. **(సహీహ్ తిర్మిజి:2307)**

ఎల్లప్పుడూ పరలోకపు చింతన చేస్తూ, దాని కోసం సిద్ధమవాలి మరియు మనోవాంఛలను అదుపులో పెట్టుకోవాలి, దైవహక్కులను మరియు దైవదాసుల హక్కులను వీలైనంతగా నెరవేర్చడానికి ప్రయత్నించాలి.

<u>ఖుర్ఆన్ ఆయతు</u>

అనువాదం : పవిత్రమైన వాడు నిస్సందేహంగా సాఫల్యం పొందాడు (14) మరియు తన ప్రభువు పేరును స్మరించేవాడు మరియు నమాజ్ స్థాపించేవాడు (15) కాని మీరు ప్రాపంచిక

జీవితానికి ప్రాధాన్యత ఇస్తారు (16) మరియు పరలోకం చాలా మేలైనది మరియు ఎల్లప్పుడూ ఉండేది (17). సూరా పేరు

ఖుర్ఆన్ పేరు అజ్ జిక్ర్ కూడా, అంటే ప్రపంచంలో నిమగ్నమై పరలోకపు జీవితం కోసం ఎలాంటి తయారీ చేయని వారు సాఫల్యం పొందలేరు అని ఖుర్ఆన్ బోధన చేస్తుంది మరియు జ్ఞాపకం చేస్తుంది. పవిత్ర వాతావరణంలో ఉంటూ తమ ధార్మిక జీవితాన్ని కాపాడుకుంటూ ఉండడం తప్పనిసరి.

5. మరణించే వాని దగ్గర కూర్చొని 'లా ఇలాహ ఇల్లల్లాహ్' గురించి జ్ఞాపకం చేయడం సిఫారసు చేయబడింది. **(ముస్లిం:917)**

ప్రేరేపించడం రెండు రకాలు అని షేఖ్ ఇబ్న్ ఉసైమిన్ అన్నారు. 1) మరణించేవాడు సులభంగా చదవగలిగే స్థితిలో ఉంటే చదవమని చెప్పడం. 2) ఒకవేళ మరణించేవాడు

చదవలేని స్థితిలో ఉంటే అతనికి చదవమని చెప్పకూడదు, కేవలం దగ్గరగా వెళ్లి చదవాలి.

6. మరణించేటప్పుడు కలిమా (లా ఇలాహ ఇల్లల్లాహ) పలకడం మోక్షాన్ని ఇస్తుంది. **(సహీహ్ అబూ దావూద్:3116)**

7. మరణించేటప్పుడు నుదురుపై చెమట రావడం విశ్వాసానికి (ఈమాన్ కు) చిహ్నం. **(సహీహ్ తిర్మిజి:982)**

8. శుక్రవారం రాత్రి లేదా ఉదయం మరణిస్తే సమాధిలోని ప్రశ్నల నుండి విముక్తి కలుగుతుంది. **(సహీహ్ తిర్మిజి:1074)**

9. మరణ సమయంలో మనిషి తన ధనంలో నుండి మూడింతల కన్న తక్కువ ధనం మాత్రమే వీలునామాలో వ్రాయడం సమంజసం **(ముస్లిం:1668),** మరియు ఎవరైనా మరణ సమయంలో తన భార్యకు తన సంపదలో నుండి భాగం దొరకకూడదని, విడాకులు ఇస్తే, ఆమె భాగాన్ని ఎగ్గొట్టకూడదు, ఆమెకు అందజేయాలి.

**మరణం తరువాత అక్కడ ఉన్న ప్రజలు ఏం చేయాలి?**

10. విధిపై సహనం మరియు స్వీకరణ చూపాలి మరియు కష్ట సమయంలో ఈ దుఆ చదవాలి :

**ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్, అల్లాహుమ్మ అజుర్నీ ఫీ ముసీబతి, వ అఖ్లిఫ్ లీ ఖైరన్ మిన్హా. (సహీహ్ ముస్లిం:918)**

అనువాదం : నిస్సందేహంగా మేము అల్లాహ్ దాసులము మరియు అతని వైపే తిరిగి వెళ్ళే వారము, ఓ అల్లాహ్ ! నాకు నా కష్టంపై ప్రతిఫలం ఇవ్వు మరియు (దీని) బదులుగా ఉన్నతమైనది ప్రసాదించు."

బిదాత్ (ధర్మంలో కొత్త పోకడ) కు దూరంగా ఉండండి, ఉదాహరణకు సూరా యాసీన్ చదవడాన్ని తప్పనిసరి అనుకోవడం, మరణ సమయంలో లేదా మృతదేహం వద్ద సూరా ఫాతిహా చదవడం, ఇలాగే మృతదేహం ఖిబ్లా వైపు పడుకోబెట్టడం – ఇవన్నీ తప్పుడు కార్యాలు.

11. మరణించిన తరువాత మృతదేహం కళ్ళను మూసి వేయాలి. **(అల సిల్సిలతుల్ సహీహా:1092)**

12. మృతదేహంపై వస్త్రం కప్పాలి. **(బుఖారీ:5814),** కేవలం ఇహ్రాం స్థితిలో ఉన్న మృతదేహాన్ని ముఖం మరియు కాళ్ళు కప్పకూడదు. (షేఖ్ అల్బానీ గారి

సహీహ్ ముస్లిం ఆధారమైన ఫత్వా [తీర్పు]), అంతిమ కార్యాలు తొందరగా చేయాలి. **(సహీహ్ బుఖారీ)**

13. మరణ వార్త బంధువులకు తెలియజేయడం సమంజసం. **(ముస్లిం:951),** కాని బంధువులు కాని వారు మరియు ఆ వీధిలో మరియు ఆ ప్రదేశంలో వారికి తెలియజేసే ఆచరణకు దూరంగా ఉండాలి.

14. దుఃఖ సమయంలో మృతదేహంపై పడి ఏడవడం, పెడబొబ్బలు పెట్టడం మరియు కొట్టుకోవడం సరైనది కాదు. **(బుఖారీ:1294),** మరణించిన వాడు పెడబొబ్బలు పెట్టడం మరియు కొట్టుకోవడాన్ని చేయండని చెప్పి ఉంటే అతనికి దాని పాపఫలం ఉంటుంది. **(బుఖారీ:1286),** ఎవరి ఇంట్లోనైతే ఇలాంటి చర్యలకు పాల్పడుతారో, ఆ ఇంటి వాడు మరణించే ముందు తన ఇంటి వారిని ఇలా చేయకూడదని వారించకపోతే, అప్పుడు కూడా దాని పాప ఫలం అతనిపై ఉంటుంది. **(ముస్లిం:933),** మరణంపై సహనం వహిస్తే దాని ప్రతిఫలం స్వర్గం. **(సహీహ్ ఇబ్నె మాజహ్:1308),** ఘటన గడిచిన వెంటనే చేసేది అసలు సహనం. **(సహీహ్ ఇబ్నె మాజహ్:1308)**

15. మృతదేహాన్ని ముద్దుపెట్టడం అనుమతించబడింది. **(బుఖారీ:5709),** మరియు మృతదేహంపై మెల్లగా ఏడవడం, కళ్ళ వెంబడి

నీళ్ళు కార్చడం కూడా అనుమతించబడింది **(బుఖారీ:1285),** సహనం వహించడం వల్ల నరకాగ్ని నుండి విముక్తి మరియు స్వర్గంలో ప్రవేశానికి దారి లభిస్తుంది. **(సహీహ్ తిర్మిజి:1021)**

16. విశ్వాసుల (ముస్లిముల) మరణించిన పిల్లలు స్వర్గంలో వెళ్తారు. **(బుఖారీ:3255)** మరియు ఇబ్రాహీం అలైహిస్సలాం కనుసైగల్లో ఉంటారు (ఇది తల్లిదండ్రులకు పెద్ద ఊరట), మరణం తరువాత విశ్వాసుల (ముస్లిముల) సంబంధం చెక్కు చెదరదు **(సహీహ్ తిర్మిజి:3880),** సూరా నిసా ఆయత్ 11, 12 లో విరాసత్వపు భాగం కూడా దీనికి నిదర్శనం.

## (సాంత్వన (ఓదార్పు) మరియు దుఃఖం) లో వ్యత్యాసం

17. ఓదార్పు ఇవ్వడం సున్నత్ (దైవప్రవక్త ﷺ ఆచారం). **(ఉర్వా వ ఘలీల్:3/217, హసన్)** షేఖ్ బిన్ బాజ్ మరియు షేఖ్ అల్బానీ ఇలా అన్నారు, ఓదార్పు వచనాలు నిర్ణయించబడి లేవు, ఓదార్పు కలిగే వచనాలు ఏవైనా సమంజసమే, కాని సిఫారసు చేయబడ్డ పదాలు :

**ఇన్నా లిల్లాహీ మా అఖజ్, వలహు మా ఆతీ, వ కుల్లున్ ఇందహు బి అజ్లిన్ ముసమ్మా, ఫల్ తస్బిర్ వల్ తహ్ తసిబ్ – (బుఖారీ:1284, ముస్లిం:923)**

అనువాదం : (ధనం) అంతా అల్లాహ్ కు చెందింది, తీసుకున్నది కూడా అతనిదే మరియు ఇచ్చినది కూడా అతనిదే మరియు ప్రతీది దాని నిర్ణయించిన సమయంలో జరుగుతుంది. అందుకే సహనం వహించండి మరియు అల్లాహ్ నుండి ప్రతిఫలం ఆశించండి.

కొందరు విద్వాంసుల ద్వారా ఇది కూడా నిరూపితమైంది :

**అజ్జమల్లాహ్ అజ్రక్, వ అహ్సనల్లాహ్ అజాక్, వఘ్ఫిరుల్లాహ్ లమీతక్.**

అనువాదం : అల్లాహ్ మీకు ఉత్తమ ప్రతిఫలం ఇవ్వుగాక, మీకు ఉత్తమ ఓదార్పు లభించుగాక మరియు మీ మరణించిన వారిని అల్లాహ్ క్షమించుగాక.

18. మరణించినవారి బంధువులను ఓదార్చేటప్పుడు, మరణించిన వాని కోసం క్షమా బిక్ష చేయడం మరచిపోకూడదు, దానికోసం సిఫారసు చేయబడ్డ పదాలు :

**అల్లాహుమ్మగ్ఫి ఫిర్లీ ఫులానిన్ (బాసమిహి), వరఫా దరజతహు ఫిల్ మహ్దియ్యీన్, వఖలుప్లు ఫీ అఖిబిహి ఫిల్ ఘాబిరైన్, వగ్ఫి ఫిరలనా వలహు యా రబ్బుల్ ఆలమీన్, వఫ్సహ లహు ఫీ ఖబ్రిహి వనవ్విర్ లహు ఫీహ్.**

అనువాదం : ఓ అల్లాహ్ (మరణించిన వాని పేరు చెప్పి) క్షమించు, సత్యమార్గగాముల్లో అతని స్థానాన్ని పెంచు మరియు అతని బంధువులను రక్షించు, ఓ అల్లాహ్ ! మమ్మల్ని అందరినీ మరియు మరణించిన వానిని క్షమించు, అతని సమాధిని వెడల్పు చేయి మరియు దాన్ని వెలుగుతో నింపివేయి. **(ముస్లిం:920)**

19. మరణించిన వాని కోసం దుఆ చేసేటప్పుడు మన కోసం కూడా దుఆ చేయాలి. **(ముస్లిం:920)**

20. మరణించిన వాని దగ్గర కూర్చొని మంచి మాటలు మాట్లాడాలి. **(ముస్లిం:920)**

21. దుఖించడం (సోగ్) కేవలం స్త్రీలకే, పురుషుని కోసం సమంజసం కాదు. **(షేఖ్ సాలెహ్ అల్ ఫౌజాన్),** స్త్రీలకు ఇతర బంధువుల కోసం దుఖించడం కేవలం మూడు రోజులకే పరిమితం, కేవలం భర్త తప్ప. **(హదీసు వచనాలు : అష్హాద్) (బుఖారీ:1279),** స్త్రీ తన భర్త మరణంపై నాలుగు నెలల పది రోజుల కంటే ఎక్కువ పాటించకూడదు

**(బుఖారీ:1280),** దుఃఖంలో నల్ల లేదా తెల్ల బట్టలు ధరించడం తప్పు, సాధారణమైన దుస్తులు ఏవైనా ధరించవచ్చు, కాని అవి చాల అందంగా ఉండకూడదు. **(షేఖ్ సాలెహ్ అల్ ఫౌజాన్),** మృత్యుని ఇంటికి వంట చేసి పంపడం సున్నత్ (ప్రవక్త ﷺ ఆచారం) **(సహీహ్ ఇబ్నె మాజహ్:1316),** ఓదార్పు వచనాలు పలకడానికి లేదా భోజనం పంపించడానికి ఎలాంటి నిర్ణీత సమయం లేదు. మీకు సమాచారం అందిన వెంటనే ఎప్పుడైనా వెళ్లి ఓదార్చవచ్చు. **(షేఖ్ బిన్ బాజ్),** ఓదార్చే సమయంలో పెడబొబ్బలు పెట్టడం, దుస్తులు చించుకోవడం సరైనది కాదు, నివారించబడింది **(బుఖారీ:1306),** మృత్యుని ఇంటి వారు పెద్ద దినం, చిన్న దినం పాటించకూడదు, నివారించబడింది. **(సహీహ్ ఇబ్నె మాజహ్:1318)**

## కఫన్ (శవానికి ధరింపజేసే దుస్తుల) ప్రాధాన్యత

22. మృతునికి దుస్తులు ధరింపజేసిన వానికి అల్లాహ్ ప్రళయ దినాన ఉత్తమ దుస్తులు ధరింపజేస్తాడు ------------ (అంటే ఉత్తమ రేశం దుస్తులు ధరింపజేస్తాడు). **(సహీహ్ తర్గీబ్:3492)**

23. మృతదేహాన్ని పాతిపెట్టే వానికి అల్లాహ్ ఒక మస్కన్ అంత పుణ్యం ప్రసాదిస్తాడు, అందులో అతను ప్రళయదినం వరకు విరమిస్తాడు మరియు ఎవరైతే మృతుని మర్మాంగాలను దాచుతాడో, అతణ్ణి అల్లాహ్ నలబై సార్లు క్షమిస్తాడు. **(సహీహ్ తర్గీబ్:3492)**

## మృతున్ని స్నానం చేయించే (ఘుస్ల్) వివరాలు

24. ఇది ఫర్జ్ కిఫాయా (అందరిలో ఒక్కరు చేసినా సరిపోతుంది), మృతున్ని స్నానం చేయించే ముందు మొత్తం సరిగ్గా చూసుకోవాలి, ఎందుకంటే కడుపులో ఏదైనా మలం ఉంటే అది బయటికి వస్తుంది మరియు శరీరం శుభ్రమవుతుంది **(అహ్కాం అల్ జనాయెజ్:186),** స్నానం మూడు సార్లు చేయించాలి లేదా అవసరమైనంత మేరకు బేసి సంఖ్యలో చేయించాలి.

25. మృతునికి స్నానం వజూ తో ప్రారంభించాలి. **(బుఖారీ:167)**

26. స్నానం చేయించే నీళ్ళలో రేగి పండ్ల ఆకులు వేయడం సిఫారసు చేయడింది. (లేదా శుభ్రత కోసం సబ్బు వాడవచ్చు). **(బుఖారీ:1263)**

27. చివరి సారిగా స్నానం చేయించే నీళ్ళలో కాఫ్ఫుర్ వేయడానికి సిఫారసు చేయబడింది. (కేవలం ఇహ్రాం స్థితిలో మరణించిన వారిని తప్ప). **(బుఖారీ:1263)**

28. మరణించినది స్త్రీ అయినచో స్నానం తరువాత తల వెంట్రుకలను మూడు జడలు వేసి వెనక వైపు వేయాలి. (స్నానం తరువాత జడలను విప్పి మంచిగా శుభ్రపరచాలి). **(బుఖారీ:1263)**

29. మరణించిన వానికి స్నానం చేయించాక స్నానం చేసుకోవాలని సిఫారసు చేయబడింది. **(సహీహ్ తిర్మిజి:993, బుఖారీ:4079),** స్నానం చేయించడం చాలా పుణ్య కార్యం, స్నానం చేయించే వారు మర్మాంగాలను దాచిపెట్టాలి మరియు కేవలం అల్లాహ్ కొరకే చేయాలి. **(సహీహ్ ఉల్ జామే:6403)**

30. స్నానం చేయించేటప్పుడు ఒక బట్టను చేతికి తొడిగి, ఒక బట్టను శవంపై ఉంచి, అతని దుస్తులు తీయాలి, ఆ తరువాత స్నానం చేయించాలి.

31. మరణించిన వానికి (ఇహ్రాం స్థితిలో ఉంటే) సువాసన పూయకూడదు. **(బుఖారీ:1851)**

32. స్నానం సున్నత్ బాగా తెలిసినవారు, విశేషంగా దగ్గరి బంధువు మరియు పరివారపు వారు చేయించాలి.

# మరణించిన వారికి చేయించే స్నానం విధానం ఫోటోల ద్వారా



رغوة السدر يغسل بها رأس الميت
مسك أبيض
مسك أسود
كافور
سدر
مربعان كافور
فنجان كبير لكل
حنوط
خرقة عليها قطن لتكون كالحفاظ تسد فرجي الميت
القبلة
جنازة رجل
القبلة
جنازة امرأة
القبلة
القبلة
القبلة
القبلة
القبلة
القبلة
رأس الميت
تسد الفتحات التي بين اللبن

## స్నానం (ఘుస్ల్) చేయించేటప్పుడు ఇలాంటి కొత్త పోకడల (బిదాత్ ల) నుండి సురక్షితంగా ఉండడం అవసరం

33. స్నానం చేయించిన చోట మూడు రోజుల వరకు తినడానికి రొట్టె, త్రాగడానికి నీళ్ళు పెట్టడం బిదత్ (ధర్మంలో కొత్త పోకడ). ఇలాగే మూడు రోజుల వరకు లేదా అంత కన్నా ఎక్కువ రోజులు ఆ చోట దీపాన్ని, వెలుగును ఉంచడం కూడా బిదత్.

34. ప్రతి అవయవం కోసం వేరుగా ప్రత్యేక దుఆ చేయడం బిదత్.

35. స్నానం చేయించేటప్పుడు బిగ్గరగా దుఆ చేయడం బిదత్.

36. స్త్రీల జడను ముందు వైపు వేయడం (ఛాతి పై వేయడం) సున్నత్ కు విరుద్ధం, వెనుక వైపు వేయాలి.

## కఫన్ (మృతదేహానికి ధరించే వస్త్రం) యొక్క నియమాలు

37. మరణించిన వారి పెద్ద కఫన్ కోసం ఖర్చు చేయాలి **(సహీహ్ తిర్మిజి:995),** ఎవరూ లేని యాచకుడి కోసం కఫన్ తీసుకువచ్చే వాడిని, అల్లాహ్

ప్రళయ దినాన ఉత్తమ వస్త్రాలు ధరింపజేస్తాడు.
**(సహీహ్ అల్ జామె:6403)**

38 కఫన్ తెల్లది **(బుఖారీ:1264),** మరియు శుభ్రంగా ఉండాలి (శవానికి ఊద్ పొగ ఇవ్వాలి, దుస్తులు ఖరీదైనవి కాకుండా సాధారణంగా ఉండాలి).
**(సహీహ్ తిర్మిజి:995)**

39. పురుషునికి మూడు వస్త్రాలలో కఫన్ తయారు చేయాలి **(బుఖారీ:1264),** స్త్రీకి ఐదు వస్త్రాలలో కఫన్ తయారు చేయాలని ప్రచులితమై ఉంది, కాని షేఖ్ అల్బానీ గారు తన పుస్తకం 'అల్ జనాయెజ్' లో స్త్రీ పురుషుల కఫన్ లో ఎలాంటి భేదం లేదని నిరూపించారు.

40. మృతదేహాలు ఎక్కువగా ఉండి, కఫన్ తక్కువగా ఉంటే, ఒకే కఫన్ లో ఒకరి కంటే ఎక్కువ మందిని పూడ్చవచ్చు. **(బుఖారీ:1347)**

41. ఇహ్రాం స్థితిలో మరణించిన వారికి వారు తొడిగి ఉన్న ఇహ్రాం దుస్తులలోనే పూడ్చాలి. **(సహీహ్ నసాయి:1903)**

42. ఇహ్రామ్ లో మరణించిన వారు మరియు మృత వీరుడు (అల్లాహ్ మార్గంలో మరణించిన వాడు) తప్ప, ఇతరులకు సువాసన పూయడం అనుమతించబడింది. **(సహీహ్ నసాయి:1903)**

43. ప్రవక్త, పుణ్యాత్ముల కఫన్ వస్త్రం ఇతరులకు కఫన్ గా వాడినచో, అది ఎలాంటి శిక్ష నుండి కాపాడదు (లాభం చేకూర్చదు). **(బుఖారీ:5796)**

44. కఫన్ ఖర్చు, సమాధి తవ్వే వారికి ఇచ్చే పైకం మరియు స్నానం చేయించే వారికి ఇచ్చే రుసుము మరణించిన వారి ధనం నుండి ఇవ్వవచ్చు. దీని తరువాత అతని (మృతుని) బాకీలు తీర్చాలి, ఆ తరువాత వీలునామా ప్రకారం పంచాలి, తరువాత పరివారపు సదస్సుల భాగాలు తీయాలి.

45. కఫన్ పై దుఆ పదాలు వ్రాయడం సరి కాదు (నిరూపితం కానిది).

## నమాజ్ ఎ జనాజా (మృతునిపై చదివే నమాజు) వివరాలు

46. నమాజ్ ఎ జనాజా చదివిన వారికి ఉహద్ పర్వతం అంత పుణ్యం లభిస్తుంది. **(బుఖారీ:1325) (ఫర్జ్ ఎ కిఫాయా – అందరి తరఫున కొందరు పాటించినా సరిపోతుంది)**

47. ఏ శవయాత్రలో (జనాజాలో) షరీయత్ (ఇస్లామీయ చట్టం) కు విరుద్ధమైన కార్యాలు

అవుతాయో, అందులో వెళ్ళకూడదు. **(సహీహ్ ఇబ్నె మాజహ్:1297)**

48. జనాజాతో పాటు అగ్గి ఇత్యాదివి తీసుకు వెళ్ళటం నిషిద్ధం. **(సహీహ్ అబూ దావూద్:3171)**

49. జనాజాతో పాటు బిగ్గరగా కలిమె తయ్యిబా చదవడం లేదా ఖుర్ఆన్ ఆయతులను చదవడం నిషిద్ధం. **(అహ్కాం ఉల్ జనాయెజ్:92)**

50. నమాజ్ ఎ జనాజా లో కేవలం ఖియాం (నిలబడటం) ఉంది, ఇందులో నాలుగు తక్బీర్ లు ఉన్నాయి, రుకూ, సజ్దాలు లేవు. **(బుఖారీ:1333)**

51. మొదటి తక్బీర్ తరువాత సూరా ఫాతిహా చదవడం న్యాయబద్ధం. **(బుఖారీ:1335)**

52. మొదటి తక్బీర్ తరువాత సూరా ఫాతిహా మరియు ఏదైనా ఒక సూరా చదవాలి, రెండో తక్బీర్ తరువాత దరూద్ షరీఫ్, మూడో తక్బీర్ తరువాత జనాజా దుఆ మరియు నాలుగో తక్బీర్ తరువాత సలాం చేయడం ధర్మము. **(ఉర్వా ఉల్ ఘైల్:734, సహీహ్)**

53. జనాజా నమాజు మెల్లిగా లేదా బిగ్గరగా చదవడం రెండూ సమంజసమే. **(సహీహ్ నసాయి:1986)**

54. సూరా ఫాతిహా తరువాత ఏదైనా ఇతర సూరా కలపడం కూడా సమంజసమే. **(సహీహ్ నసాయి:1986)**

55. మూడో తక్బీర్ తరువాత క్రింద ఇవ్వబడిన దుఆలలో నుండి ఒక్క దుఆ లేదా రెండూ చదవవచ్చు. **(సహీహ్ ఇబ్నె మాజహ్:1226, ముస్లిం:963)**

**1. "అల్లాహుమ్మగ్ఫి ఫిర్లీ హయ్యినా వ మయ్యితినా, వ షాహిదినా వ ఘాయిబినా, వ సఘీరినా వ కబీరినా, వ జకరినా వ ఉన్సానా, అల్లాహుమ్మ మన్ అహ్ యైతహు మిన్నా ఫఅహ్ యిహీ అలల్ ఇస్లామీ, వ మన్ తవఫ్ఫైతహు మిన్నా ఫతవఫ్ఫహు అలల్ ఈమాన్, అల్లాహుమ్మ లా తహరిమ్నా అజ్రహు వలా తుజిల్లనా బాదహు." (సునన్ ఇబ్నె మాజహ్:1498)**

అనువాదం : ఓ అల్లాహ్ ! మాలో జీవించి ఉన్నవారు, మాలో మరణించిన వారు, మాలో ఇక్కడ ఉన్నవారు, మాలో ఇక్కడలేని వారు, మాలో చిన్న వారిని, మాలో పెద్ద వారిని, మాలో పురుషులను, మాలో స్త్రీలను మన్నించు, ఓ అల్లాహ్ ! మాలో జీవితాన్ని ఇచ్చిన వారిని ఇస్లాంపై జీవించి ఉంచు, మరియు మరణం ఇచ్చిన వారిని ఇస్లాంపై మరణం ఇవ్వు, ఓ అల్లాహ్ ! మమ్మల్ని ఈ పుణ్యం నుండి దూరం చేయకు, మరియు దీని తరువాత మమ్మల్ని మార్గభ్రష్టం చేయకు.

**2. "అల్లాహుమ్మఘ్ ఫిర్లహు వర్ హముహు, వ ఆఫిహీ వాఫు అన్హు, వ అక్రిం నుజులహు వ వసీ్స ముధ్ఖలహు, వఘుసిల్హు బిల్ మాయి వస్సాల్ జి వల్ బరది, వ నఖ్ఖిహీ మినల్ ఖతాయా కమా నఖ్ఖైతస్ సౌబల్ అబ్యజ్ మినద్దనసీ, వ అబ్దిల్హు దారన్ ఖైరన్ మిన్ దారిహి, వ అహ్లన్ ఖైరన్ మిన్ ఆహ్లిహి, వ జౌజన్ ఖైరన్ మిన్ జౌజిహీ, వ అధ్ఖిల్హుల్ జన్నత వ అయిజహు మిన్ అజాబిల్ ఖబరి వ మిన్ అజాబిన్నార్." (సహీహ్ ముస్లిం:963)**

అనువాదం : ఓ అల్లాహ్ ! ఇతన్ని మన్నించు, ఇతనిపై దయ చూపు మరియు ఇతనికి శాంతి ఇవ్వు, ఇతనిని క్షమించు మరియు ఇతన్ని గౌరవంగా ఆదరించు మరియు యితడు చేరే చోటు (సమాధి) ను వెడల్పు చేయి మరియు ఇతని (పాపాలను) నీటితో, ఐసుతో మరియు వడగళ్ళతో కడిగివేయి, తెల్ల బట్టపై నుండి మురికిని ఎలా శుభ్రపరుస్తావో అలాగే ఇతని పాపాల నుండి ఇతన్ని శుభ్రపరచు మరియు ఈ ఇంటికి బదులు మంచి ఇల్లు, ఇతని ఇంటివారికి బదులు మంచి ఇంటివారు, ఇతని భార్యకు బదులు మంచి భార్య ప్రసాదించు మరియు ఇతన్ని స్వర్గంలో ప్రవేశింపజేయి మరియు సమాధి శిక్ష నుండి, అగ్ని శిక్ష నుండి నీ శరణు అనుగ్రహించు.

**3. “అల్లాహుమ్మ ఇన్న ఫలాన్ బిన్ ఫలాన్ ఫీ జిమ్మతిక్ వ హబ్లీ జివారిక్, ఫఖిహి మిన్ ఫిత్నతిల్ ఖబ్రి, వ అజాబిన్నార్, వ అంత అహ్లుల్ వఫాయి వల్ హంది, అల్లాహుమ్మ ఫఘ్ఫిర్ లహు వర్ హమహు, ఇన్నక అంతల్ ఘఫూరుర్రహీం.” (అఖ్రజహ్ అబూ దావూద్:3202)**

అనువాదం : ఓ అల్లాహ్ ! ఫలానా కొడుకు ఫలానా నీ రక్షణలో ఉన్నాడు మరియు నీ సంరక్షణలో ఉన్నాడు, నీవు ఇతన్ని సమాధి శిక్ష మరియు నరక శిక్ష నుండి కాపాడు, నీవు వచనాన్ని పూర్తి చేసే వాడవు, ఓ అల్లాహ్ ! నీవు ఇతన్ని క్షమించు, ఇతనిపై దయ చూపు, నీవు అతి ఎక్కువగా క్షమించేవాడవు మరియు దయామయుడవు.

**4. “అల్లాహుమ్మ అబ్దుక్ వబ్ను అమతిక్, అహ్తాజ్ ఇలై రహమతిక్, వ అంత ఘనియ్యుల్ అన్ అజాబిహి, ఇన్ కాన ముహ్సినన్ ఫజిద్ ఫీ హసనాతిహి, వ ఇన్ కాన ముసీఅన్ ఫతజావజ్ అన్హు.” (అహ్కాముల్ జనాయెజ్ ల అల్బాని:125)**

అనువాదం : ఓ అల్లాహ్ ! ఈ నీ దాసుడు మరియు నీ దాసురాలి కొడుకు నీ దయకు అర్హుడు, నీవు ఇతనికి శిక్షించడంలో --------- , ఇతడు మంచి వాడైె ఉంటే, ఇతని మంచిలో వృద్ధి చేయి మరియు ఇతడు పాపాత్ముడైతే, ఇతని పాపాలను మన్నించు.

**ఒకవేళ మరణించినవాడు ఇంకా పరిపక్వతకు చేరని పక్షంలో ఈ దుఆ చదవాలి :**

**5. "అల్లాహుమ్మజ్ అల్హు లనా ఫతరన్ వ సలఫన్ వ అజరన్." (సహీహ్ బుఖారీ ఖబ్లల్ హదీస్:1335)**

అనువాదం : ఓ అల్లాహ్ ! ఈ పిల్లాడిని మాకు నాయకుడు మరియు ముందు ఉండి నడిపించేవాడు, పుణ్యాన్ని పంచే వాడిలా చేయి.

56. బిగ్గరగా సలాం అని నమాజు ముగించాలి. **(కితాబుల్ జనాయెజ్:145)**

57. జనాజా నమాజులో ఇమాం (నమాజు చదివించేవాడు) మృతుడు పురుషుడైతే అతని తల వైపు నిలబడాలి మరియు స్త్రీ అయితే మధ్యలో నిలబడాలి. **(సహీహ్ తిర్మిజి:1034)**

58. ఇబ్నె ఉమర్ సున్నత్ ప్రకారం, జనాజా నమాజులో ప్రతి తక్బీర్ పై చేయి లేపడం సమంజసం. **(కితాబుల్ జనాయెజ్:148)**

59. నమాజులో రెండు చేతులూ ఛాతిపై ఉంచడం సరి అయిన పద్ధతి. **(సహీహ్ అబూ దావూద్:759)**

60. జనాజా నమాజులో ఒక వైపు సలాం చేసి నమాజు ముగించడం లేదా రెండు వైపుల సలాం చేసి ముగించడం, రెండూ సమంజసమే. **(అహ్కాం ఉల్ జనాయెజ్:163)**

61. జనాజా నమాజులో ప్రజలను బట్టి వరుసలు చేసుకోవాలి. మూడు వరుసలు చేయడం సిఫారసు చేయబడింది. కాని ఎక్కువ మంది ఉంటే బేసి సంఖ్యలో వరుసలు చేసుకోవచ్చు. కేవలం ఐదుగురు మాత్రమె ఉంటే ఇమాం వెనుక ఇద్దరితో ఒక వరుస ప్రకారం రెండు వరుసలు చేయాలి.

62. ఏకదైవారాధకుడు మరియు దైవభీతిపరుడైన వాని జనాజా నమాజులో 40 మంది ఏకదైవారాధకులు మరియు పుణ్యాత్ములు వస్తే, అల్లాహ్ మృతున్ని క్షమించివేస్తాడు. **(ముస్లిం:948)**

63. మస్జిద్ లో జనాజా నమాజు చదవడం సమంజసమే. **(ముస్లిం:973)**

64. ఆ ప్రాంతానికి చెందిన పెద్ద వాడు, జ్ఞానం గల వాడు జనాజా నమాజు చదివించడానికి ఎక్కువ అర్హుడు, మృతుని బంధువులు కాదు. **(కితాబుల్ జనాయెజ్)**

65. స్త్రీ కూడా జనాజా నమాజు మస్జిద్ లో చదవవచ్చు. **(ముస్లిం:973)**

66. ఒకరి కంటే ఎక్కువ మృతులు ఉంటే, అందరిపై ఒకటే జనాజా నమాజు చదవాలి. మృతుల్లో స్త్రీ పురుషులు ఇద్దరూ ఉంటే, పురుషుల మృత దేహాన్ని ఇమాం కు దగ్గరగా మరియు స్త్రీ మృత దేహాలను ఖిబ్లా వైపు ఉంచాలి. **(సహీహ్ నసాయి:1977)**

67. దైవప్రవక్త ﷺ ఆత్మహత్య చేసుకున్న వాడి జనాజా నమాజు చదవలేదు. కాని ప్రభావం గల ఇమాం కాక ఇతరులెవరైనా నమాజు చదివించాలి. **(ముస్లిం:978)**

68. గర్భాన్ని తీసివేసినచో మరియు అది నాలుగు మాసాలు పూర్తి చేసినచో, దానిపై కూడా జనాజా నమాజు చేయవచ్చు, తప్పనిసరి (వాజిబ్) కాదు. **(షేఖ్ అల్బానీ)**

69. పరిపక్వత పొందని మరియు వీరమరణం పొందిన వారి జనాజా నమాజు చదవడం తప్పనిసరి (ఫర్జ్) కాదు. కాని జనాజా నమాజు చదవడంలో

ఎలాంటి తప్పు లేదు. ఎందుకంటే జనాజా నమాజు ఒక దుఆ మరియు అది ఫర్జ్ కిఫాయా (అంటే అందరూ కాకుండా ఒక్కరు లేదా కొందరు చదివినా సరిపోతుంది). **(షేఖ్ అల్బానీ)**

70. ---------------, ---------- తాగుబోతు జనాజా నమాజు చదవవచ్చు. కాని పేరున్న మనిషి (ఆలిం) చదివించకూడదు, ఇతరులెవరైనా చదివించాలి. **(అల్ జనాయెజ్:110, సహీహ్)**

71. ఇలాగే ఖర్చుల్లో ఉన్నవాడి జనాజా నమాజు కూడా పేరున్న మనిషి కాకుండా ఇతరులు చేయించాలి. **(బుఖారీ:2289)**

72. మూడు సమయాల్లో జనాజా నమాజు చదవడం సరికాదు. మొదటిది సూర్యుడు అస్తమించే సమయంలో, రెండోది మిట్టమధ్యాన సమయంలో, మూడోది సూర్యుడు అస్తమించేటప్పుడు. **(ముస్లిం:831)**

## సమాధి చేసే (పూడ్చి పెట్టె) వివరాలు

73. ఒక ముస్లిం కు మరో ముస్లింపై ఆరు హక్కులు ఉన్నాయి, అందులో ఇది ఒకటి.

రోగగ్రస్తుని పరామర్శించడం మరియు జనాజా లో పాలుపంచుకోవడం.

74. సమాధి చేయడం (పూడ్చిపెట్టడం) తప్పనిసరి. **(బుఖారీ:3976)**

75. జనాజా నమాజు తరువాత పూడ్చిపెట్టే వరకు ఉంటే, రెండు పెద్ద పర్వతాల (ఉహుద్) తో సమానమైన పుణ్యం లభిస్తుంది. **(బుఖారీ:1325)**

76. బఘ్లి ఖరీబ్ (లహబ్) చేయడం ఉత్తమం. **(ముస్లిం:966)**

77. సమాధిలో కొన్ని ఇటుకలు వాడవచ్చు. **(ముస్లిం:966)**

78. సమాధి పెద్దగా, లోతుగా మరియు శుభ్రంగా ఉండాలి. **(సహీహ్ తిర్మిజి:1713)**

79. అవసరమైనప్పుడు ఒక సమాధిలో అనేక మృత దేహాలు పూడ్చవచ్చు. **(సహీహ్ తిర్మిజి:1713)**

80. మృత దేహాన్ని కాళ్ళ వైపు నుండి సమాధిలో దింపడం సున్నత్. **(సహీహ్ అబూ దావూద్:3211)**

81. దగ్గరి బంధువులు మృత దేహాన్ని సమాధిలో దింపాలి. **(అహ్కాం ఉల్ జనాజా:186)**

82. భర్త తన భార్యను సమాధిలో దింపవచ్చు, కాని గడచిన రాత్రి భార్యతో సంభోగం చేసి ఉండకూడదు. **(సహీహ్ ఇబ్నె మాజహ్:1206)**

83. మృత దేహాన్ని సమాధిలో ఉంచేటప్పుడు ఈ దుఆ చదవాలి.

**(బిస్మిల్లాహి వ అలా మిల్లతి రసూలుల్లాహ్ ﷺ)**

**(సహీహ్ ఇబ్నె మాజహ్:1270)**

84. సమాధిపై మూడు చేతుల నిండా మట్టి వేయడం సున్నత్, కాని దానితో పాటు "**మిన్హా ఖలఖ్ నాకుం**" మొదలైనవి చదవడం సున్నత్ కు విరుద్ధం. **(సహీహ్ ఇబ్నె మాజహ్:1281)**

85. మృత దేహాన్ని సమాధిలో కుడి వైపు పడుకోబెట్టాలి, ముఖం ఖిబ్లా వైపు ఉండాలి, తల ఖిబ్లాకు కుడి వైపు మరియు కాళ్ళు ఎడమ వైపు ఉంచాలి.

86. సమాధి ---------------- లా ఉండాలి. **(బుఖారీ:1390)**

87. సమాధి ఎత్తుగా చేయడం, దృఢంగా చేయడం లేదా సమాధిపై ఏదైనా కట్టడం నిర్మించడం నిషేధం. **(ముస్లిం:970)**

88. సమాధిపై పేరు, మరణించిన తేదీ లేదా ఇంకా ఏదైనా వ్రాయడం నివారించబడింది. **(సహీహ్ తిర్మిజి:1052)**

89. సమాధిపై చిహ్నంగా రాయి పెట్టడం సమంజసం. **(సహీహ్ ఇబ్నె మాజహ్:1277)**

90. రాత్రి పూట సమాధి చేయడం సమంజసమే. **(బుఖారీ:1340)**

91. సమాధి చేసేటప్పుడు ఎవరైనా ఆలిం (ధార్మిక విద్వాంసుడు) అక్కడ కూర్చొని ప్రజలకు ప్రళయదినం గురించి గుర్తు చేయాలి. **(సహీహ్ అబూ దావూద్:4753)**

92. సమాధిలో గులాబి పువ్వు నీళ్ళు వేయకూడదు.

93. తల క్రింద తలగడ లేదా అలాంటిది ఏదీ పెట్టరాదు.

94. నీళ్ళను సమాధిలో తల వైపు నుంచి వేయడం, ఇలా పూర్తి సమాధిలో వేయడం, చివరికి మిగిలిన నీళ్ళను మధ్యలో వేయడం – ఇది సున్నత్ ద్వారా నిరూపితం కాలేదు. **(కితాబుల్ జనాయెజ్:319, షేఖ్ అల్బానీ)**

95. సమాధిలో పూడ్చాక మృతునితో ప్రశ్నలు అడగబడుతాయి. **(బుఖారీ:1374)**

96. సమాధి వద్ద నిలబడి మృతునికి అడగబడే ప్రశ్నల విషయంలో అతడు సాఫల్యం పొందాలని వేడుకోవచ్చు, రోదించడం సరికాదు. **(సహీహ్ అబూ దావూద్:3211)**

97. సమాధి శిక్ష వాస్తవం. **(బుఖారీ:1373)**

98. సమాధి శిక్ష నుండి అల్లాహ్ శరణు కోరడం సమంజసం. **(బుఖారీ:1372)**

99. మృత్యునికి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అతని స్థావరం చూపించబడుతుంది. **(బుఖారీ:1379)**

100. ముస్లిముల స్మశానము ---------------- **(సహీహ్ అబూ దావూద్:3207)**

101. ముస్లిం మృతుని శరీర భాగాలను కోయడం నిషేధం. **(సహీహ్ అబూ దావూద్:3207)**

102. సమాధిని సందర్శించినప్పుడు ముందుగా సలాం చేయాలి, తరువాత దుఆ చేయాలి, ఆ తరువాత ఇస్తెఘ్ఫార్ (క్షమాబిక్ష) కోరడం సరి అయిన పద్ధతి.

**అస్సలాము అలా అహ్లిద్దియార్ మినల్ మోమినీన్ వల్ ముస్లిమీన్ వ ఇన్నా ఇన్ షా అల్లాహ్ అలా హిఖూన్ అస్ అలుల్లాహ్ లనా వలకుం అల్ ఆఫియహ్. (ముస్లిం:975)**

అనువాదం : ముస్లిములు మరియు విశ్వాసులు ఉండే స్థావరాలపై శాంతి కురియుగాక, మేము (మిమ్మల్ని) ఇంషా అల్లాహ్ తప్పకుండ కలుస్తాము, నేను నా కొరకు మరియు మీ కొరకు శుభం కోరుతున్నాను.

103. సమాధిలో ఉన్న వారి కోసం దుఆ చేసేటప్పుడు మన కోసం కూడా దుఆ చేయాలి. **(ముస్లిం:975)**